## క్లుప్తంగా

### అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

**నర్వ:** అర్హులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం నియోజకవర్గ కేంద్రం మక్తల్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**మక్తల్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా ఉంటుందని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిన్న హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### షీటీంపై అవగాహన కలిగి ఉండాలి

**నారాయణపేట రూరల్:** మహిళలు, బాలికలు తప్పకుండా షీటీంపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు బాలరాజు, నమీనా అన్నారు. బుధవారం పట్టణంలోని మాడ్రన్ ఉన్నత పాఠశాలలో అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. బరోసా కేంద్రం సభ్యులు దేవి, రాధిక, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

**మక్తల్:** పట్టానికి చెందిన రాఘవేంద్రచారి, వెంకటేస్, మహేష్ ముగ్గురు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈమేరకు.. బుధవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా రూ. 67,800 అందజేశారు. ఫొటో గ్రాఫర్స్ పాపిరెడ్డి, శ్రీనివాస్‌చారి, అడేం రాఘవేంద్ర, మహ్మద్, అశోక్, సతీష్, కృష్ణ, మోహన్, తిరుపతి, గోవిందు పాల్గొన్నారు.

### బంద్ ప్రశాంతం

**మాగనూర్:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ మండలంలో విజయవంతమైందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సగరం రమేష్ అన్నారు. ఈమేరకు.. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. వారు మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను రాజ్యాధికారానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు. బీఎస్పీ నాయకులు వాకిటి ఆంజనేయులు, పాలెం వెంకటయ్య, బైరంపల్లి నారాయణ, భాస్కర్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారం

**మరికల్:** మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు 2020లో ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ పావని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటి పరిష్కారంకోసం సంబంధిత గ్రామ కార్యదర్శి, ఇరిగేషన్ ఏఈ, ఆర్ఐ సుధాకార్‌రెడ్డి, ఆర్ఐ శ్రీశైలంను నియమించినట్లు తెలిపారు. తమ ఒరిజినల్ డాక్యుమెంట్స్‌తో అధికారులను సంప్రందించాలన్నారు.

### పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

**దామరగిద్ద:** సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎల్లప్పుడు ముందుంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు తిరుపతి అన్నారు. బుధవారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. మండల కమిటీ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రమేష్, అసోషియెట్ అధ్యక్షుడిగా ఉషేనప్ప, మహిళ ఉపాధ్యక్షురాలిగా సునితాబాయి, మహిళ కార్యదర్శిగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా సాయప్ప, కార్యదర్శిగా శంకరాచారి ఎన్నికయ్యారు. చందుజమాన్ శంభులింగం బల్‌వీర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి**

భారతీయ జనతా పార్టీ యువ నాయకత్వంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న మండలంలోని ఉద్మల్‌గిద్దకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికైనట్లు చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు.. మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక చేయడంపై రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

### తహసీల్దార్‌కు వినతి

**కృష్ణా:** మండలంలోని ముడుమాల్‌కు చెందిన యాదవేంద్రస్వామి ఆలయ పూజారి ఉద్దేశపూర్వకంగా దళితులను అవమానపర్చడంతో పాటూ పెళ్లిని ఆలయంలో జరగకుండగా అడ్డుకున్నందుకు ఆయనను అరెస్టు చేయాలని కోరుతూ బుధవారం ప్రజా తహసీల్దార్ దయాకర్‌రెడ్డికి వినతిప్రతాన్ని అందించారు. ఈ మేరకు.. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుడెబల్లూర్ కృష్ణా మాట్లాడుతూ.. తక్షణమే ఆయనను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు పృథ్వీరాజ్, నాగేష్, మారెప్ప, తిమ్మప్ప, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్.. ఆశలు

- కొత్త విధానాలతో రేషన్‌కార్డుల పంపిణీకి చర్యలు
- పెండింగ్‌లోనే దరఖాస్తులు
- కొత్త కార్డుల కోసం ఎదురుచూపులు



పాత కార్డులు



రేషన్ దుకాణంలో బియ్యం తూకం వేస్తున్న డీలర్ (ఫైల్)

**మరికల్:** అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ పక్రియను త్వరలోనే ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో లబ్ధిదారులకు ఆశలు చిగురిస్తున్నాయి. వార్షికాదాయం ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తరేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించే పనిలో అధికార యంత్రాంగం ఉంది. చివరిసారిగా 2006లో అప్పటి ప్రభుత్వం అర్హులకు కొత్తరేషన్ కార్డులు ఇచ్చింది. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకావడంతో ఆంధ్రప్రదేశ్ పేరిట ఉన్నా కార్డులను తొలగించి తెలంగాణ రాష్ట్ర ముద్రతో కూడిన కొత్త రేషన్‌కార్డులను జారీచేస్తామని గత ప్రభుత్వం ఇచ్చినహామీ నేరవేరలేదు. అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ఎనిమిది నెలల తర్వాత కొన్ని నింబంధనలతో కార్డులు పంపిణీ చేయాలని సూచిస్తుంది. మరి కొత్త కార్డుల పంపిణీ కార్యచరణ ఎప్పుడు అనేది తెలియాలి. మండల వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం 1624మంది దరఖాస్తు చేసుకున్న వారంతా ఎదురుచూస్తున్నారు. 2017నుంచి గత ఏడాది చివరి నాటికి మీసేవ కేంద్రంలో దరఖాస్తులు చేసుకోగా, అవన్నీ వివిధ దశల్లో పెండింగ్‌లోనే ఉన్నాయి.

**పెండింగ్‌లోనే దరఖాస్తులు**

రేషన్‌కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలని దరఖాస్తులు చేసుకున్న వారికి గత ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో అప్పట్లో విచారణ చేపట్టేందుకు సైతం అధికారులు అసక్తి చూపడం లేదు. దరఖాస్తులన్నీ ఆర్ఐలు, తహసీల్దార్లు, ఏఎస్ఓలు, డీఎస్ఓల వద్ద పెండింగ్ ఉన్నాయి. ఈ అంశంపై ఇంకా కొత్త ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు.

**కొత్త ప్రభుత్వంపై ఆశలు..**

గత ప్రభుత్వం 2021లో కొంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. ఆ తర్వాత దరఖాస్తుల స్వీకరణ నిలిపివేశారు. ఇక రేషన్‌కార్డులో పేర్లు చేర్చుటకు సంబంధించి 2023 చివరి వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగించింది. ఆ తర్వాత కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఇప్పుడిప్పుడే రేషన్‌కార్డుల పంపిణీపై విధివిధానాలను పరిశీలిస్తున్నారు.

**రేషన్‌కార్డు లేక ఇబ్బందులు..**



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్‌కార్డు నంబర్ కావాలంటున్నారు. కానీ తమతో కార్డు లేదు. ప్రజాపాలనలో కొత్తకార్డుకు దరఖాస్తు చేసుకున్నాను. కాని ఇంతవరకు కొత్త కార్డులు జారీ చేయలేదు. ప్రభుత్వం స్పందించి వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి.

\- రమేష్, మరికల్

**కొత్త కార్డులు ఇవ్వాలి..**



ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన తమకు ఇంకా కొత్త కార్డులు రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7నెలలు గడిచిన కొత్తరేషన్ కార్డులు ఇవ్వడం లేదు. దీంతో కొత్తకార్డుల ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వం వెంటనే అర్హులకు రేషన్‌కార్డులను అందజేయాలి.

\- రాములు, బూడ్యగానితాండ

**దరఖాస్తులు పరిశీలిస్తాం.**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తరేషన్ కార్డుల మంజూరుకు విధివిధానాలు విడుదల చేసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తాం. ప్రస్తుతం దరఖాస్తులు వివిధ స్థాయిల్లో అధికారులతో పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశించిన వెంటనే కొత్త కార్డులతో పాటు పేర్లు కూడా చేర్చేందుకు చర్యలు తీసుకుంటాం.

\-సుదర్శన్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి

# ప్రజాసేవకే అంకితం..



సీవీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి తదితరులు

**నారాయణపేట:** ప్రజా సంక్షేమం కోసం విద్య, వైద్యం రంగాల్లో ముందుకుసాగుతూ తన తండ్రి ఆశయాలను నేరవేర్చేందుకు ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తామని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతిని బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తగంజ్ వద్ద ఉన్న సీవీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీవీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు.. తన తండ్రి ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సైతం రక్తదానం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు, పండ్లు, దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, కాంగ్రెస్ నాయకులు బండి వేణుగోపాల్, శివకుమార్, ఎండీ సలీం, కోట్ల రవీందర్‌రెడ్డి, శివారెడ్డి, ఎండీగౌస్, రాజురెడ్డి, కౌన్సిలర్లు బండి రాజేశ్వరి, అనిత నారాయణమ్మ పాల్గొన్నారు.

### నేటి ధర్నాను విజయవంతం చేయాలి

**నారాయణపేట:** అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో చేపట్టే ధర్నాలో నియోజకవర్గంలోని రైతులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులకు మద్దతుగా నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పీఏసీఎస్ చైర్మలన్లు, మండల, గ్రామ రైతు సమన్వయ సమతి అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**హైదరాబాద్‌లో..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చేయాలని డిమాండ్ చేస్తూ 22న హైదరాబాద్‌లో జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్‌మాస్‌లైన్ (ప్రజాపంథ) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేగా గెలిచా.. టీ తాగుతా

- మాట నిలబెట్టుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



గుడిగండ్లలో తిరుపతి హోటల్ వద్ద టీ తాగుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే మండలంలోని గుడిగండ్లలో ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో తిరుపతి హోటల్ వద్దకు ప్రచారానికి వెళ్లాడు. హోటల్ వ్యక్తి టీ తాగండని తీసుకొచ్చాడు. ఎమ్మెల్యేగా గెలిచి వచ్చి టీ తాగుతానని మాట ఇచ్చారు. బుధవారం మక్తల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తిరుపతి హోటల్ వద్ద కాసేపు ఆగి.. ఇచ్చిన మాట గుర్తుందని టీ తాగి వెళ్లారు.

### ఆయిల్ పామ్‌సాగుతో లాభాలు

**మక్తల్:** గ్రామాల్లో రైతులు ఆయిల్ పామ్‌తోటలు సాగుచేసి అధిక లాభాలు పొందాలని అయిల్‌ఫెడ్ అధికారి మహ్మద్ ఖదీర్ అన్నారు. బుధవారం మండలంలోని మాద్వార్ గ్రామానికి చెందిన రాజేశ్వర్ రావు అనే రైతు దాదాపు 9ఎకరాలలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వారు. ఈ మేరకు.. మాట్లాడుతూ జిల్లాలోని 7వేల 200 వందల ఎకరాలు ఆయిల్ పామ్ తోటలను రైతులు సాగుచేశారన్నారు. ప్రభుత్వం నుంచి ఎకరాకు 4వేల 200 వందలు సబ్సిడీ ఇస్తుందని, రైతునుంచి మొక్కకు 20రూపాయల డీడీరూపంలో కంపెనీకి చెల్లించాలన్నారు. ఒక ఎకరాల్లో దాదాపు 57మొక్కలు వస్తాయని, మొక్కనుంచి మొక్కకు 9మీటర్లు దూరంలో నాటాలన్నారు. అయిల్ ఫామ్ తోటలు సాగుచేసిన రైతులు అంతర్గత పంటలు సాగుచేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీసీఓ ప్రసాద్, మండల అధికారి శంకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### నేడు కంటి వైద్యశిబిరం

**కోస్గి:** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ కోస్గి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచందర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో నిర్వహించే శిబిరంలో నేత్ర వైద్యులు భాస్కర్‌గౌడ్ ఉచితంగా కంటి పరీక్షలు చేస్తారన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



నారాయణపేటలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట రూరల్ :** విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువుపైనే పూర్తి శ్రద్ధ చూపించాలని పోలీసులు అన్నారు. ఈ మేరకు.. బుధవారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు విద్యాసంస్థల్లో అవగాహన నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం చేస్తున్న వారిపై పోరాటం చేస్తుందని, విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమాల్లో సీఐ దస్రునాయక్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, అశోక్బాబు, కృష్ణంరాజు, మురళి పాల్గొన్నారు.

**కోస్గి:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సీఐ దస్రూనాయక్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జీవితాన్ని మత్తుకు బానిసలై అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు నిత్యం చూస్తున్నామని, జీవితానికి ఓ లక్ష్యం ఏర్పరచుకొని చెడు మార్గాలకు దూరంగా ఉంటూ బాగా చదువుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది రామకృష్ణ, నర్సిములు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఊట్కూరు:** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. డ్రగ్స్, మాదకద్రవ్యాలు, గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

**మరికల్:** విద్యార్థి దశలో యువత డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని ఎస్ఐ మురళి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బుధవారం పాఠశాలలో, కళాశాల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ యువత మత్తు కల్గించే డ్రగ్స్, గంజాయి, కోకేన్‌లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

**మాగనూర్:** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ అశోక్ బాబు అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. హెడ్‌కానిస్టేబుల్ ఉమేష్‌గౌడ్, కానిస్టేబుల్స్ సాయికుమార్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



మరికల్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మురళి



ఊట్కూర్‌లో.

# డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి



డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్న ఆర్ఎస్ఐ శివశంకర్

**నారాయణపేట రూరల్ :** పోలీసు వాహనాలను నడిపించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం పోలీస్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. మాట్లాడుతూ.. పెట్రోలింగ్ విధులు చేపట్టే పోలీసులు నిరంతరం కేటాయించిన ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుండాలని, వాహనానికి జీపీఎస్ సిస్టమ్ కనెక్ట్ చేయబడి ఉందని చెప్పారు. ముందస్తు నేరాల కట్టడికి ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. వాహనాన్ని ప్రతి రోజు శుభ్రపర్చాలని, కండిషనల్‌లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వాహనానికి సంబంధించిన మెకానిజం తెలుసుకుని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా కో-ఆర్డినేటర్ హాజమ్మ

**నారాయణపేట:** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహిస్తున్న వంద రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మహిళా సాధికారతపై అవగాహన నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక అక్షరాస్యత నిపుణులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు గల హక్కులు, ఆర్థిక సాధికారత, లింగ సమానత్వం, బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఓఎమ్ఐఎఫ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతూ.. ఆడపిల్లలకి ఉన్నత విద్య చదివించడంతో కలిగే ప్రయోజనాలు, కెరీర్ గైడ్‌పై, ఆడపిల్లల ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త నర్సింహులు, ఆర్థిక నిపుణులు విజయ్‌కుమార్, ఓఎమ్ఐఎఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ హాజమ్మ, ట్రైనర్ వెన్నెల, మహిళలు పాల్గొన్నారు.

# సైక్లింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులతో ఉపాధ్యాయులు

**నర్వ:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీలకు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు జీహెచ్ఎం రామకృష్ణ, పీడీ స్వరూప తెలిపారు. ఈ మేరకు.. పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బి.గోపాలం సమాచారం అందించారన్నారు. పాఠశాల నుంచి ఎంపికై న విద్యార్థులు అశ్విని, శిరీష రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సౌత్‌జోన్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైనారన్నారు. ఎంపికై న విదార్థులను ఉపాధ్యాయులు, బుధవారం పాఠశాల ఆవరణలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలి

**నారాయణపేట రూరల్ :** సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లా గౌడ్, అల్తాఫ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ వారికి మినిమం టైం స్కేల్, బేసిక్ పే ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. 18 సంవత్సరాల నుంచి సుమారు 20వేల మంది ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషిచేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# దైవచింతనతోనే మోక్షానికి మార్గం



స్వామివారికి దోలోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

**నారాయణపేట రూరల్:** పట్టణంలోని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యారాధనను పురస్కరించుకుని స్వామివారికి పంచామృతాభిషేకం, మహాపూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భజన, పల్లకిసేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు సర్వదర్శనం కల్పించి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నర్సింహా చారి దార్మిక ప్రవచనం చేస్తు ప్రతిఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శేషు, ధరణిధర్, గురురాజ్, నర్సింహ, నారాయణ్ రావ్, వేణు, ప్రహల్లద్, ప్రసాద్, సంజీవ్ భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఎన్‌సీసీని పునరుద్ధరించాలి



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**ఊట్కూరు:** మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీని పునరుద్ధరించాలని బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ మేరకు.. ఏబీవీపీ నాయకులు భరత్ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి కొనసాగుతున్న ఎన్‌సీసీ తరగతులను ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ఎన్‌సీసీ తరగతులను ఎత్తివేసే పరిస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. ఉన్నత అధికారులు స్పందించి పాఠశాలలో ఎన్‌సీసీ తరగతులను కొనసాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. బాలాంజనేయులు, అరుణ్, హరిహర, రాజేష్, పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**ఊట్కూరు:** వృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు సన్మానం చేపట్టారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో రుక్మిణి, సరేష్‌పటేల్, బాల్‌రెడ్డి, లింగప్ప, మహమ్మద్‌ఇబ్రహీం తదితరులకు శాలువాతో సన్మానించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వంశీనచికేతారెడ్డి, వసంత్‌కుమార్, నర్సింహరాజు, సూర్యప్రకాష్‌రెడ్డి, వై. జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం



నిడ్జింతలో సభ్యత్వ నమోదు చేస్తున్న జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు

**మద్దూరు:** ఉపాధ్యాయులకు సంబంధించిన ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి సూచించారు. బుధవారం కొత్తపల్లి మండలంలోని నిడ్జింత, భూనీడ్ ఉన్నత పాఠశాలలో, కొత్తపల్లి, దుప్పట్‌గట్, నందిగామ, ఉర్దూ మీడియం పాఠశాలలో పీఆర్‌టీయూ పక్షోత్సవాల్లో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయని గుర్తు చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోటారం చేస్తూ ఎన్నో విజయాలు సాధించిన ఘనత పీఆర్‌టీయూకి దక్కిందని గుర్తుచేశారు. సర్వీస్ రూల్స్, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియామకం, పాఠశాలలకు ఉచిత విద్యుత్, పెండింగ్ బిల్లుల మంజూరుపై సీఎం నిర్ణయం తీసుకోవడంపై ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, లాజర్, ఆంజనేయరెడ్డి, హన్మంతు, సుభాష్, వెంకట్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**సభ్యత్వ నమోదు..**

**ఊట్కూరు:** మండలంలో బుధవారం పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పెద్దజట్రం, నిడుగుర్తి, అవుసలోనిపల్లి, బిజ్వార్ తదితర పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కే. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, అనిల్‌కుమార్, సత్యపాల్, గోపాల్ పాల్గొన్నారు.

**మాగనూర్:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమమే అంతిమ లక్ష్యంగా కృషి చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నర్సింహా డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా పాఠశాలలో సభ్యత్వ అభియాన్‌లో పాల్గొని మాట్లాడారు.. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ, జీఓ 317 బాధితుల సమస్య త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రామ్మోహన్ పాల్గొన్నారు.